



వికారాబాద్‌లోని మెథడిస్ట్ చర్చిలో జరిగిన ప్రార్థనలకు హాజరైన భక్తులు, ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు



వికారాబాద్‌లోని మెథడిస్ట్ చర్చిలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డిలను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు



తాండూరు: చర్చిలో భక్తుల ప్రార్థనలు

# మదినిండా.. ఏసయ్య

## ఉమ్మడి జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం ఉదయం నుంచే చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. కుల మతాలకతీతంగా తరలివచ్చిన భక్తులు, సందర్శకులు లోక రక్షకుడు ఏసు ప్రభువును ప్రార్థించారు. క్రీస్తు భక్తిగీతాలతో చర్చి ప్రాంగణాలు మార్మోగాయి. క్రిస్మస్‌ను పురస్కరించుకుని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్చిల కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్ పండుగ అని.. క్రీస్తు రాక ఈ లోకానికి శుభసూచకమని పేర్కొన్నారు. లోకంలోని ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలన్నదే ప్రభువు అభిమతమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలన్నారు. ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమన్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



ఆమనగల్లు పట్టణంలోని ఫిలదెల్ఫియా ఎంబీ చర్చిలో నృత్యం చేస్తున్న చిన్నారులు



మొయినాబాద్‌లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భక్తులు



షాద్‌నగర్‌టౌన్ : జియోన్ ఎంబీ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



షాబాద్ : మరియాపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



పెద్దేముల్ : మెథడిస్టు చర్చిలో ఏసుక్రీస్తు వాక్యాన్ని చదివి వినిపిస్తున్న పాస్టర్ విజయ్‌కుమార్



తుర్కయంజాల్ : కమ్మగూడలోని బాలఏసు పుణ్యక్షేత్రం



తుర్కయంజాల్ : కమ్మగూడలోని బాలఏసు చర్చిలో భక్తుల ప్రార్థనలు

# కమ్ముకున్న పొగమంచు

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 8.45 గంటలైనా వీడని పొగమంచు
- లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనదారులు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పడి పోతుండడంతో చలి తీవ్రత అధికమైనది. దీనికి తోడు ఉదయం సమయాల్లో పొగమంచు కమ్మేస్తుండడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లపై ప్రయాణించే వారు లైట్లు వేసుకుని వెళ్లాల్సి వస్తున్నది. ఉదయం 8.45 గంటలైనా పొగమంచు తెరలు వీడడంలేదు. షాద్‌నగర్ టౌన్‌లో పొగమంచులో భానుడు చంద్రుడిలా కనిపించాడు. పొద్దంతా ఉష్ణోగ్రతలు బాగానే ఉంటున్న రాత్రిళ్లు మాత్రం బాగా పడిపోయి ప్రజలు గజగజ వణికిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



షాద్‌నగర్‌టౌన్ : పొగమంచుతో లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనాలు



షాద్‌నగర్ టౌన్ : పొగమంచులో చంద్రుడిలా కనిపించిన భానుడు



వికారాబాద్ : పొగమంచులో లైట్లు వేసుకుని వాహనాల రాకపోకలు



ఇబ్రహీం పట్నంలో కురుస్తున్న పొగమంచు



శంకర్‌పల్లి మండలంలో పొగమంచులోనే పనులకు వెళ్తున్న ప్రజలు



షాద్‌నగర్‌టౌన్ : చలిమంట వేసుకున్న ఓ కుటుంబం





టిఫిన్ చేస్తూ..



యాచారం మండలంలో కురుస్తున్న పొగమంచు